# ఇసుక మరియు రాయి

ఇద్దరు ప్రాణస్నేహితులు ఒకరోజు  ఎడారిలో నడుచుకుంటూ వెళుతున్నారు.వారు వెళ్లే క్రమంలో ఇద్దరి మధ్య వాదన జరిగి ఒక స్నేహితుడు, ఇంకో స్నేహితుణ్ణి చెంపపై కొట్టాడు.

కానీ చెంప దెబ్బ తిన్న స్నేహితుడు మారుమాట్లాడకుండా ఇసుక పై ఇలా రాశాడు."ఈ రోజు నా ప్రాణ స్నేహితుడు నన్ను చెంపదెబ్బ కొట్టాడు".

వారు అలానే నడుచుకుంటూ వెళ్లగా, చివరకి ఒక ఒయాసిస్ దగ్గర ఆగారు.అక్కడ స్నానం చేయాలని అనుకున్నారు. ఇంతకుముందు చెంపదెబ్బ తిన్న వ్యక్తి ఆ ఒయాసిస్ లో మునిగిపోసాగాడు.కానీ ఇంకో స్నేహితుడు అతనిని కాపాడాడు.

బయటకు వచ్చిన ఆ స్నేహితుడు ఒక రాయిపై ఇలా రాశాడు."ఈ రోజు నా స్నేహితుడు నా ప్రాణాలు కాపాడాడు".చెంపపై కొట్టిన, ప్రాణాలు కాపాడిన స్నేహితుడు అతనిని ఇలా అడిగాడు. "నేను నిన్ను కొట్టినపుడు ఇసుకపై రాశావు, ఇప్పుడేమో రాయిపై రాశావు.ఎందుకు? అని.

అప్పుడు ఇంకో స్నేహితుడు ఇలా అన్నాడు. "మనల్ని ఎవరైనా బాధపెడితే ఇసుకపై రాసుకోవాలి, క్షమా గుణము అనే గాలి దాన్ని చెరిపి వేస్తుంది.కానీ మనకు ఎవరైనా మంచి చేస్తే,దానిని రాయిపై చెక్కితే ఎవరు కూడా చెరిపి వేయలేరు."

**కథలోని నీతి:-**

మనల్ని ఎవరైనా బాధ పెడితే క్షమించాలి.మనకు ఎవరైనా మంచి చేస్తే మనసులో నిలుపుకోవాలి.

www.msbadi.com

LIVEWORKSHEETS